


# The Four Sahibzadas

TELUGU

PUBLISHED BY AKAAL PURKH KI FAUJ

# నలుగురు సాహిబ్‌జాదాలు



• పెద్ద యువకిశోరం: అజిత్ సింగ్

'పాంటా సాహెబ్' వద్ద నివసిస్తున్న కాలంలోనే జనవరి 26 1687లో మాత సుందరి, గురు గోవింద్ సింగ్ దంపతులకు మొదటి సంతానంగా అజిత్ సింగ్ జన్మించాడు. ఆ మరుసటి

ఏడాది తిరిగి ఆనందపూర్ సాహెబ్ చేరుకున్న గురు గోవింద్ సింగ్ తన పుత్రుడు అజిత్ సింగ్ ను ఆమోదయోగ్యమైన సిక్కుమార్గంలో పెంచసాగాడు.

బాలుడు అజిత్ సింగ్ కు మత గ్రంధాలు తత్వశాస్త్రము చరిత్ర తో పాటుగా యుద్ధ విద్యలైన గుర్రపు స్వారీ కత్తి సాము విలువిద్య మొదలైన వాటిని నేర్పించాడు. ఫలితంగా అజిత్ సింగ్

పెరిగి పెద్దవాడై సహజ నాయకత్వ లక్షణాలతో
అందమైన బలిష్టమైన తెలివైన కుర్రాడిగా రూపాంతరం చెందాడు.

ప్రతి దినం సాయంత్రం అజిత్ సింగ్ తన సోదరుడైన జుజార్ సింగ్ తో కలిసి మిత్రులందరికీ కలుపుతూ రెండు సమూహాలుగా విభజించి అందరూ కలిసి కత్తులు బాణాలతో మాదిరి పోరాటాలు చేస్తూ తమ యుద్ధవిద్యలని పెంపొందించుకునేవారు. గురు

గోవింద్ సింగ్ అలా యుద్ధ విద్యల్లో నైపుణ్యాన్ని పెంచుకునేలా తన పిల్లలిద్దరూ చేసే అభ్యాసాలను అప్పుడప్పుడు చూస్తూ గర్వంగా సంతోషించేవాడు.



ఆధ్యాత్మిక శోభానగరం ఆనందపూర్ సాహెబ్ వద్ద 1699 వ సంవత్సరం వైశాఖి దినాన గురు గోవింద్ సింగ్ 'ఖల్సా' అనబడే కొత్త సిక్కుమార్గాన్ని ఆరంభించాడు. కొత్త మతమార్గం

ఆరంభం అయ్యింది ఆ తర్వాత గురు గోవింద్ సింగ్ ఇద్దరు కుమారులు యువ కిశోరం అజిత్ సింగ్ మరియు జుజార్ సింగ్ లతోపాటు వేలాదిమంది అనురాయులు ఖల్సా మార్గంలోకి తీసుకురాబడ్డారు.

బాబా అజిత్ సింగ్ గొప్ప సాహసి మరియు పోరాట యోధుడు.

చాలా చిన్న వయసులోనే గురువుగారి ఆదేశాలతో అనేక పోరాటాలలో పాల్గొని ఆశ్చర్యకరమైన విజయాలు సాధించి తన వీరత్వాన్ని చాలాసార్లు ప్రదర్శించాడు. ఎదురులేని

అతని సాహసపథంలో ఏ ఆపద అతని ధైర్యాన్ని తగ్గించలేక పోయింది.

'ఖల్సా' సమూహాన్ని ప్రారంభించిన కొద్ది రోజులకే తన నైపుణ్యాన్ని ప్రదర్శించే మొదటి పరీక్ష అజిత్ సింగ్ కు ఎదురైంది. ఒకసారి వాయువ్య పంజాబ్ ప్రాంతంలోని పతోహర్ నుండి

వస్తున్న సిక్కు సమూహాన్ని సట్లెజ్ నది తీరాన ఆనందపూర్ సాహెబ్ వద్ద నుహ్ గ్రామానికి చెందిన కొందరు 'రంగార్స్' బందిపోట్లు అడ్డుకొని దోపిడీ చేయడంతో, గురు గోవింద్ సింగ్ కేవలం 12 సంవత్సరాల వయసున్న యువకిశోరం అజిత్ సింగ్ ను ఆ గ్రామానికి పంపాడు.

మే 13 169న కేవలం నూరు మంది సిక్కు సైన్యంతో అక్కడికెళ్లిన అజిత్ సింగ్ 'రంగార్' పోట్లను శిక్షించి దోచుకున్న సంపదనంతా తిరిగి స్వాధీనం చేసుకున్నాడు.



ఆ మరుసటి ఏడాదే మరో మారు బ్రిటిష్ సైన్యం అండదండలతో ఆనంద్పూర్ సాహెబ్ పై దాడి చేసిన పర్వత ప్రాంత నాయకుడి తిరుగుబాటుని అణచివేసే కఠినమైన పనిని కూడా అజిత్ సింగ్ అప్పగించాడు గురు గోవింద్ సింగ్. అలా బ్రిటిష్ సైన్యం యొక్క మొదటి లక్ష్యమైన 'తారాఘర్' కోట రక్షణ బాధ్యత అజిత్ సింగ్ కు ఇవ్వబడింది. 29 ఆగస్టు 1700 వ సంవత్సరం సుశిక్షితుడైన ఉదయ్ సింగ్ అనే సైనికుడి సహాయంతో అజిత్ సింగ్ ఆ దాడిని సమర్థవంతంగా తిప్పికొట్టగలిగాడు. దానితోపాటు 1700 వ సంవత్సరం అక్టోబర్ నెలలో జరిగిన 'నిర్మోఘర్ పోరాటం'లో కూడా తన వీరత్వాన్ని ప్రదర్శించాడు అజిత్ సింగ్.

ప్రస్తుతం సియాల్_కోట్ ప్రాంతంగా పిలువబడుతున్న ధరప్ ప్రాంతం నుండి వస్తున్న ఒక సిక్కు సమూహాన్ని మార్చి 15 1701వ సంవత్సరం కొంతమంది గుజ్జర్లు రంగార్లు అటకాయించగా వారిని విజయవంతంగా తరిమికొట్టాడు యువకిశోరం అజిత్ సింగ్.

ఒకసారి నూతనంగా పెళ్లయిన ఒక బ్రాహ్మణుడు గురు గోవింద్ సింగ్ వద్దకు వచ్చి నవవివాహిత ఐన తన భార్యను బస్సీ ప్రాంత పటాన్లు హోషియార్పూర్ వద్ద అపహరించారని చెప్పగా గురు ఆదేశంతో బాబా అజిత్ సింగ్ నూరు మంది అశ్వికాదళంతో వెళ్లి బ్రాహ్మణుడి భార్యను పఠాన్ల చెర నుండి రక్షించి ఆమెను ఆ బ్రాహ్మణ యువకుడికి అప్పగించి పఠాన్లను కఠినంగా శిక్షించాడు. ప్రస్తుతం అక్కడే నిర్మింపబడ్డ ఒక గురుద్వారా ఈ సంఘటనకు సాక్ష్యంగా నిలుస్తుంది.

అదే సమయంలో గురు గోవింద్ సింగ్ ద్వారా స్థాపింపబడ్డ ఖల్సా మార్గం పట్ల విపరీతమైన ద్వేషాన్ని పెంచుకున్న మొగల్ చక్రవర్తి ఔరంగజేబు. ఖల్సా మార్గీయులు అందరూ గురు గోవింద్ సింగ్ ను నిజమైన చక్రవర్తిగా పిలుస్తుండడంతో తన సామ్రాజ్యంలోవేరెవరినైనా (బాద్షా )చక్రవర్తి అని పిలిస్తే తట్టుకోలేకపోయేవాడు. ఫలితంగా ఆనందపూర్ సాహెబ్ గురు సాన్నిధ్యానికి పెరుగుతున్న జన సందోహాన్ని కట్టడి చేయవలసిందిగా తన సైన్యాధికారులని ఆదేశించాడు. దాంతో మొగల్ సైన్యాధికారులు వీలైనన్ని మార్గాల్లో ఆనందపూర్ సాహెబ్ చేరకుండా సిక్కులను అడ్డుకోవడం మొదలుపెట్టారు.

మొగల్ సైన్యము మరియు పర్వత ప్రాంత తెగలతో కూడిన పటాలం 1705 వ సంవత్సరం మే మాసంలో అనందపూర్ సాహెబ్ ను అన్ని వైపుల నుండి దిగ్బంధించినప్పటికీ గురు గోవింద్ సింగ్ మార్గదర్శకత్వం లో సిక్కులు తీవ్రదిగ్బంధనంతో ఏర్పడ్డ కష్టాలన్నిటిని తట్టుకొని ఎదురొడ్డి నిలబడ్డారు. చివరికి అనంతపూర్ సాహెబ్ ను వదిలిపెడితే అక్కడి నుండి వారిని సురక్షితంగా వదిలిపెడతామని షరతులు విధించారు.

అలా చాలా కాలం పాటు ఆనందపూర్ సాహెబ్ ను దిగ్బంధించిన సందర్భంలో కూడా యువకిశోరం అజిత్ సింగ్ తన సాహసాన్ని, ధృఢత్వాన్ని ప్రదర్శించాడు. చివరికి1705 డిసెంబర్ 5 6 తేదీల్లో ఆనందపూర్ సాహెబ్ ను ఖాళీ చేయడం మరియు ఖల్సా మార్గ నాయకత్వం అజిత్ సింగ్ కు ఇవ్వడం జరిగింది. అని ఇచ్చిన మాటకు విరుద్ధంగా ముట్టడిదారులు అక్కడ సిక్కులకు సురక్షిత మార్గాన్ని ఇవ్వకపోగా వారిని తిరిగి అటకాయించడంతో మరోమారు అజిత్ సింగ్ తన మిత్రుడు ఉదయ్ సింగ్ తో కలిసి షాహి తిబ్బా వద్ద శత్రువులని తిరిగి ఓడించాడు.ఈ క్రమంలో పోరాటంలో వీరమరణం పొందేంతవరకు తన శక్తియుక్తులతో చాలామంది ముట్టడిదారులను మట్టుపెట్టాడు.

అలా బాబాజిత్ సింగ్ తన తండ్రి తమ్ముడు జుజార్ సింగ్ మరియు 50 మంది సిక్కు వీరులతో సర్సా నదిని దాటే క్రమంలో ఓ వైపు జరిగిన ప్రమాదాల వలన, మరోవైపు

రోపార్ ప్రాంతం నుండి తరుముకొస్తున్న సేనల దాష్టీకాలతో సిక్కువీరుల సంఖ్య తగ్గిపోతున్నప్పటికీ 1705 వ సంవత్సరం డిసెంబర్ 6 సాయంత్రం నాటికి చంకౌర్ ప్రాంతానికి చేరుకుని అక్కడే ఉన్న గర్హి వద్ద ఉన్న ఒక ఎత్తైన ఇంటి వద్దకు చేరుకుని పోరాటానికి తయారయ్యాడు. అలా మలేర్ కోట్లా సిర్హంద్ ప్రాంత స్థానిక నేతల ఆతిథ్యంతో అక్కడే ఉన్న కొంతమంది స్థానిక రంగార్స్ మరియు గుజ్జర్ల తో కలిసి చంకౌర్ చుట్టూ బలమైన ఉచ్చు బిగించారు.

అలా 1705 వ సంవత్సరం డిసెంబర్ 7వ తేదీ ఉదయం మొగల్ సైన్యానికి యువకిశోరం అజిత్ సింగ్ దళానికి దళానికి మధ్య భీకర పోరు మొదలయ్యింది. గురు గోవింద్ సింగ్ జఫర్ నామా ప్రకారం కేవలం 40 మంది వీరులతో లక్షమంది మొగల్ సైన్యాన్ని అడ్డుకునే క్రమంలో తన వద్దనున్న మందు గుండు సామాగ్రి ఖాళీ కావడంతో వేరే గత్యంతరం లేక వారితోనే ఐదుగురు చొప్పున ఒక సమూహాన్ని తయారుచేసి కత్తులు మరియు భల్లేల తో మాత్రమే వారిని చుట్టుముట్టి పోరాటాన్ని కొనసాగించాడు.

అలా మొదటి ఐదు మంది సిక్కు సైనికుల సమూహం వీర మరణం పొందేలోగా వందలాదిమంది మొగల్ సైనికులను మట్టుపెట్టగా, అవతలి వైపు నుండి మొగల్ సైనికులు విపరీతమైన ఎదురు పోరాటం చేస్తున్నప్పటికీ రెండవ మరియు మూడవ సిక్కుసమూహాలు త్వరితగతిన అదే పోరాట పంథాను కొనసాగించాయి. కోటలోని ఒక సురక్షిత స్థానం వద్ద కూర్చుని ఆ మొత్తం భీకర సంగ్రామాన్ని గురు గోవింద్ సింగ్ చూశాడు.



అటు పెమట యువకిశోరం అజిత్ సింగ్ గురు గోవింద్ సింగ్ వద్దకు వచ్చి యుద్ధ క్షేత్రానికి వెళ్లడానికి అనుమతి కోరగా గోవింద్ సింగ్ ఆశీస్సులతోపాటు కొంతమంది సిక్కు వీరులను అతనికి తోడుగా పంపించాడు. సిగ్గు వీరులతో కలిసిన యువకిశోరం అజిత్ సింగ్ కోట బయటికి వచ్చిన వెంటనే కదనరంగంలోకి దూకుతూ దిక్కులు పిల్లటిల్లేలా 'సత్ శ్రీ అకాల్ 'అంటూ నినదించాడు.

అంతలో యువకిశోరం అజిత్ సింగ్ ను అన్ని వైపుల నుండి మొగల్ సేనలు చుట్టుముట్టినప్పటికి తన అస్త్రశస్త్రాలతో వారందరినీ దూరంగా తరిమి కొట్టడానికి ప్రయత్నించాడు. ఆ దెబ్బకు మొగల్ సేనలు వెలువెంటనే వెనుతిరిగినప్పటికీ మరి కొంతమంది సైనంయ రంగంలోకి దూకారు. అలా తమకు ఎదురొచ్చిన మొగల్ సైనికులను బాబా అజిత్ సింగ్ అతని అన్యాయులు ధైర్యంగా సాహసంతో ఎదుర్కొన్నప్పటికీ వారి వద్దనున్న బాణాలు అయిపోసాగాయి. అప్పుడు ఒక గుర్రంపై స్వారీ చేస్తూ బాబా అజిత్ సింగ్ శత్రు సేనల మధ్యలో కొచ్చి తన ఖడ్గంతో వారిని చీల్చి చెండాడడం మొదలుపెట్టాడు. అంతలో శత్రువుల వైపునుండి బల్లెంతో యువకిశోరం పై దాడి చేయగా అజిత్ సింగ్ ఆ దాడి నుండి తప్పించుకున్నప్పటికీ అతని గుర్రం తీవ్రంగా గాయపడింది. అదే అదనుగా శత్రు సైనికులు అన్ని వైపుల నుండి అతనిపై దాడి చేసారు. అలా 19 ఏళ్ల యువకిశోరం అజిత్ సింగ్ శత్రు సైనికులతో భీకర సంగ్రామం చేస్తూ యుద్ధభూమిలోనే వీరమరణం పొంది అమరుడయ్యాడు. వెనువెంటనే అతని సోదరుడు రెండవ కిశోరం జుజార్ సింగ్ పోరాటాన్ని కొనసాగించాడు. ఆ యువ కిశోరం అజిత్ సింగ్ వీర మరణం పొందిన చోటులోనే ప్రస్తుతం 'కథాల్ ఘర్ సాహెబ్' గురుద్వారా నిర్మింపబడి ఉంది.

• యువకిశోరం జుజార్ సింగ్

గురు గోవింద్ సింగ్ మాతా జితోజీ లకు 14 మార్చి 1691వ సంవత్సరంలో యువకిశోరం జుజార్ సింగ్ రెండవ సంతానం గా జన్మించాడు. అతని అగ్రజుడు యువకిశోరం అజిత్ సింగ్ వలె చాలా చిన్న వయసు నుండి ధార్మిక సాహిత్యం తో పాటు పోరాట నైపుణ్యాన్ని అలవర్చుకున్నాడు. 1699 నాటికి అతనికి ఎనిమిది సంవత్సరాల వయసు వచ్చేటప్పటికి అతను ఖల్సా మార్గంలోకి దీక్ష స్వీకరించాడు.

1705 వ సంవత్సరం నాటికి శత్రుసేనల ముట్టడితో అనంతపూర్ సాహెబ్ ను వదిలిపెట్టే సమయానికి జుజార్ సింగ్ ధైర్య సాహసాలు కలిగిన 15 సంవత్సరాల యువకుడు మాత్రమే.

ఆ వయసులోనే 1705 వ సంవత్సరం డిసెంబర్6 నాటికి తనకు అచ్చివచ్చిన గుర్రం పైన ఎక్కి వరదలతో పోటెత్తుతున్న సర్సా నదిని దాటుకుని చంకౌర్ ప్రాంతానికి చేరుకున్నాడు.

కాస్త విశ్రమించిన వెంటనే మరుసటి ఉదయం నుండే తన ఇద్దరు పుత్రులు మరియు 40 మంది సిక్కు వీరులతో సురక్షితమైన గర్హి కోట వద్ద ఉన్న గురు గోవింద్ సింగ్ ను రక్షించడానికై శత్రు సేనలతో యుద్ధానికి సన్నద్ధమై పోరాడ సాగాడు. ఆ పోరాటంలో తమ వద్దనున్న వస్త్రాలు మరియు మందు గుండు ఖాళీ అవడంతో సిక్కు వీరులు 5 మంది చొప్పున ఒక సమూహం గా ఏర్పడి ముట్టడిదారులను ముష్టిఘాతాలతోనూ ద్వంద్వయుద్ధంతో ప్రతిఘటించసాగారు. ఆ వెంటనే గురు గోవింద్ సింగ్ తన ఇద్దరు కుమారులను తీసుకుని పోరాటాన్ని చూడగలిగేలా కోటపై భాగానికి చేరుకున్నాడు.

ఎదురుగా ఉన్న ప్రమాద తీవ్రతను గ్రహించిన సిక్కు సైనికులు వారి ఆయుధాలను మందు

గుండు సామగ్రిని ఒకటిగా చేర్చి పోరాటానికి సన్నద్ధమయ్యారు. వారితోపాటు మిగిలిన ఇద్దరు యువకిశోరాలు కూడా కదన రంగానికి బయలుదేరడానికి సిద్ధపడ్డారు.

ముట్టడిదారులైన మొగల్ సైన్యాలతో పోలిస్తే సిక్కు వీరుల సంఖ్య తక్కువైనప్పటికీ వారి ధైర్యం మాత్రం అపారమైనది. స్వయంగా గురు గోవింద్ సింగ్ వారి మధ్యలో ఉండడంతో వారి ధైర్యం రెట్టింపు అయింది. భగవంతుని ఆశీర్వాదంతో ధైర్య సాహసాలతో శత్రువులను ఎదుర్కోవడానికి సిక్కు వీరులు సన్నద్ధమయ్యారు. ప్రసన్నచిత్తుడై గురు గోవింద్ సింగ్ చేయబోయే పోరాట ప్రణాళికను పటిష్టంగా తయారు చేయసాగాడు.

కథనరంగంలో తన అగ్రజుని వీరోచిత పోరాటాన్ని స్వయంగా చూసిన 15 ఏళ్ల యువకిశోరం జుజార్ సింగ్ తండ్రి గురు గోవింద్ సింగ్ వద్దకెళ్లి తన సోదరుని బాటలోనే నడిచేందుకు అనుమతి కోరాడు. గురు గోవింద్ సింగ్ సంతోషంతో అతనికి అనుమతినిస్తూ సత్య సాధన కోసమై శత్రువులపై పటిష్టమైన పోరాటం చేసేలా మరింత ఉత్సాహపరిచాడు. క్రూరమైన పాలకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం చేసే దాష్టీకాలను ఎండగడుతూ చేసిన పోరాటాల్లో సిక్కు పోరాటం ప్రపంచ చరిత్ర పుటల్లో అజరామరమైన అత్యుత్తమ ఉదాహరణగా నిలుస్తుంది.

1705 వ సంవత్సరం డిసెంబర్ 7 నాటికి యువకిశోరం జుజార్ సింగ్ చివరి దళానికి నాయకత్వం వహిస్తూ శత్రువులను ఎదుర్కోవడానికి పోరాటాన్ని ఆరంభించాడు. అలా ఉత్సాహంతో కోట బయటకు రావడంతోటే 'సత్ శ్రీ అకాల్'అంటూ దిక్కులు పిక్కటిల్లేలా నినదిస్తూ శత్రువులపై విరుచుకుపడ్డాడు. గురు గోవింద్ సింగ్ తన రెండవ కుమారుడిని కూడా బలిదానం ఇచ్చేందుకు సిద్ధపడటంతో శత్రు సేనలు ఒకింత ఆశ్చర్యానికి గురైనప్పటికి అన్ని వైపుల నుండి సిక్కుదళాన్ని చుట్టుముట్టారు. సిక్కువీరులతో కలిసి యువకిశోరం జుజార్ సింగ్ పూర్తి శక్తి సామర్థ్యాలతో వారిని నిలువరించడానికి అన్ని ప్రయత్నాలు చేశాడు. అలా శత్రు సైన్యాలతో పోరాడుతూనే తన అగ్రజుడు నేలకొరిగిన ప్రాంతంలోనే తను కూడా వీరగతిని పొందాడు.

అలా అపరిమితమైన ధైర్య సాహసాలతో శత్రుసైన్యాలను అడ్డుకునే ప్రయత్నంలో పోరాడుతూ వీరగతిని పొందిన తన కుమారులు ఇద్దరినీ నిర్లిప్త నేత్రాలతో కోట అగ్రభాగం నుండి గురు గోవింద్ సింగ్ గమనిస్తూ కర్తవ్యపథంలో పోరాటం చేస్తూ అమరులయ్యే అవకాశం కల్పించిన భగవంతునికి కృతజతలు తెలుపుకున్నాడు.





## కనిష్ట యువకిశోరాలు

- యువకిశోరం జోరావర్ సింగ్
- యువకిశోరం ఫతేసింగ్

యువకిశోరం జోరావర్ సింగ్ మాతా జితోజీ మరియు గురు గోవింద్ సింగ్ లకు ఆనందపూర్ లో 1696 నవంబర్ 17వ తేదీన మూడో సంతానంగా జన్మించాడు.1705 వ సంవత్సరం డిసెంబర్ 5 తేదీ అర్ధరాత్రి ఆనందపూర్ ను వదిలిపెట్టే సమయానికి జోరావర్ సింగ్ కేవలం 9 ఏళ్ల బాలుడు.

తాత గురు తేజ్ బహదూర్ సింగ్ శ్రీమతి గుజారి మాతాజీ కి తన ఇద్దరు మనవలు యువకిశోరుడు జోరావర్ సింగ్ తో పాటు 1699 వ సంవత్సరం ఫిబ్రవరి 25 న జన్మించిన ఫతేసింగ్ అంటే పంచప్రాణాలు. ఆపై 1700 వ సంవత్సరం డిసెంబరు 5 నాటికి తల్లి మాత జీతో దేవి చనిపోవడంతో మరోవైపు సిక్కు సమూహం ఆనందపూర్ సాహెబ్ ను ఖాళీ చేసి బయలుదేరడంతో వారి బాధ్యతను మాత గుజారి దేవి తీసుకున్నది. అలా సరస నది దాటు దాటుతున్న క్రమంలో గురు గోవింద్ సింగ్ నుండి వారు ముగ్గురు దారి తప్పిపోయి అడవి బాట పట్టారు. ఆ క్రమంలో అనేక క్రూర మృగాలు ఎదురైనప్పటికీ అమ్మమ్మ సాయంతో గురువాణి పలుకుతూ ధైర్యంగా అడవులను దాటే ప్రయత్నం చేశారు ఆ ఇద్దరు యువకిశోరాలు. అమ్మమ్మ గుజారి దేవి ఆ కఠిన ప్రయాణంలో సిక్కువీరుల వీరోచితకథలు చరిత్ర చెబుతూ వారి ప్రయాణాన్ని సరళం చేసింది.

వీరితోపాటు వంట మనిషి గంగు వారిని అనుసరిస్తూ నదీ ప్రవాహాన్ని దాటుకొని ప్రస్తుతం రోపార్ జిల్లా గా పిలుస్తున్న మొరిండా వద్దనున్న సహేరి అని పిలవబడే కేరి గ్రామంలో తన ఇంటికి చేర్చాడు. ఆ క్రమంలో అశ్వం మీద నుండి సంచులను దింపుతుండగా ఒక్కదానిలో కాస్త ధనం ఉండడం చూశాడు. దానితో ఆ ధనం మీద ఆశ పుట్టి రాజ్య బహుమతుల కోసం ఆశపడి అతడు నమ్మకద్రోహంతో అదే రాత్రి ఆ సంచిని దొంగిలించి వారందరినీ అప్పటి

ప్రభుత్వానికి పట్టించే విధంగా ప్రణాళిక రచించాడు.

అదివరకే గురు గోవింద్ సింగ్ మరియు అతని కుటుంబ సభ్యులను పట్టిస్తే బహుమతి ఇవ్వబడుతుందన్న సిర్హింద్ నవాబు చాటింపు విని ఉండడంతో అతని మనసులో గురు గోవింద్ సింగ్ కుటుంబ సభ్యులను నవాబుకు పట్టించి బహుమతి అందుకోవడమా లేక ఎట్టి పరిస్థితుల్లోనూ గురువు కుటుంబానికి నమ్మకంగా ఉండడమా అన్న సంశయంతో మానసిక సంఘర్షణకు లోనై చివరకు దురాశతో గురువు కుటుంబ సభ్యులను పట్టించేందుకుగాను మొరిండాకు చెందిన రంగార్ అధికారులను తన ఇంటి వద్దకు పిలిపిస్తాడు.

చివరకు 1705 వ సంవత్సరం డిసెంబర్ 7 ఉదయాన చంకూర్ వద్ద జరిగిన నిర్ణయాత్మక పోరులో యువకిశోరాలు జోరావర్ సింగ్ , ఫతేసింగ్ లతో పాటు వారి అమ్మమ్మ మాతా గుజారి దేవిని గోరింటాకు చెందిన రంగార్ అధికారులు జానీ ఖాన్ మరియు మనీ ఖాన్ రంగార్ లు అదుపులో తీసుకుని ఆ రాత్రి వారిని కొత్వాలీ (పోలీస్ స్టేషన్)లో ఉంచుతారు.

ఇద్దరు యువకిశోరాలు అప్పటికే తమ ప్రియమైన అమ్మమ్మ
విచారి దేవి ద్వారా సిక్కు వీరుల సాహసం గూర్చి గురు అర్జున దేవ్ మరియు గురు తేజ్ బహదూర్ గారి బలిదానాల గురించి విని వారిరువురూ అదే స్ఫూర్తిని కలిగి ఉన్నారు. ఆ

మరుసటి రోజే వారిని సిర్హింద్ ప్రాంతానికి తరలిస్తున్నారన్న సమాచారం ఆ ప్రాంత నలుమూలలా ప్రాకిపోయింది. వృద్ధురాలైన గుజారి దేవి నీ అమాయకమైన చిన్నపిల్లలు

బంధించడం పట్ల ప్రజలంతా ఆశ్చర్య చకితులై చూడసాగారు. అలా వారిని తరలిస్తున్న

తరుణంలో ఆ ఇరువురు యువకిశోరాల నిర్భీతిని మరియు ధైర్యాన్ని చూసి ప్రజలంతా ఆకర్షితులై 'సాహస వీరుని వీరపుత్రులు' అంటూ నినాదాలు చేశారు.

సిర్హింద్ చేరుకోగానే ఆ రాత్రి వారిని కోటలోని శీతలకుహరంలో ఉంచారు. అదే సమయంలో

అక్కడే ఉన్న గురు గోవిందసింగ్ భక్తుడైన భాయ్ మోటీ అనే నీటి సరఫరాదారుడు రాజాగ్రహానికి గురి అవుతానని తెలిసి కూడా తన ప్రాణాలను పణంగా పెట్టి శీతలకుహరంలో ఆకలితోనున్న ఇరువురు యువకిశోరాలకు వేడి పాలను అందించడంతో అటుపిమ్మట ఆ విషయం తెలుసుకుని అతనిని అతని కుటుంబాన్నీ సజీవంగానే గానుగలో తిప్పి చంపి వేస్తారు.

1705 సంవత్సరం డిసెంబర్ 9వ తేదీన మలర్ కోట్లా నవాబ్ షేర్ మొహమ్మద్ ఖాన్ ఫౌజ్ దార్ నవాబ్ వజీర్ ఖాన్ ముందు ఇరువురి యువకిశోరాలని ప్రవేశపెట్టారు.మతం మారితే

అపరిమితమైన ధనసంపత్తి మరియు గౌరవం లభిస్తుందని ప్రలోభ పెట్టి ఇస్లాం మతం స్వీకరించాల్సిందిగా బలవంత పెడుతూ వజీర్ ఖాన్ ఆ ఇద్దరినీ ప్రలోభ పెట్టినప్పటికీ ఆ ఇరువురు యువకిశోరాలు నిర్ద్వంద్వంగా తిరస్కరించారు.

ఆ తర్వాత కూడా వారు ఇరువురి ని చంపేస్తానంటూ బెదిరించినప్పటికీ వారు ఏ మాత్రం తొణక్కుండా అలాగే స్థిరంగా తమ స్థిరనిర్ణయం పై నిలబడ్డారు. ఆ వెంటనే వారికి మరణశిక్ష

విధింపబడింది. అలా అమాయకమైన ఇరువురి చిన్న కుర్రాళ్ళని ఏమాత్రం జాలి లేకుండా

చంపడాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన మొహమ్మద్ షేర్ మొహమ్మద్ ఖాన్ ఆ ఇద్దరు యువకిశోరాలకు విధించిన అమానవీయమైన మరణశిక్షను అమలు చేయకుండా వజీర్ ఖాన్ ను నిలువరించడానికి ప్రయత్నం చేశాడు. కానీ వజీర్ ఖాన్ యొక్క మంత్రి సుజానంద్ తన

ప్రభువు యొక్క నమ్మకాన్ని అభిమానాన్ని చూరగొనాలని అత్యుత్సాహంతో శత్రుశేషం లేకుండా ఆ ఇద్దరు యువకిశోరాలకు వెంటనే మరణశిక్షను అమలు చేయాలని సూచించాడు. అలా షేర్ మహమ్మద్ ఖాన్ మధ్యలో కల్పించుకోవడంతో ఆ ఇద్దరు

యువకిశోరాలకు విధించిన మరణశిక్షను వెంటనే అమలు కాకుండా మత మార్పిడి విషయంలో వారి నిర్ణయం మార్చుకునేందుకు కాస్త విరామం ఇచ్చినప్పటికీ వారు ఏమాత్రం చెలించలేదు.

ఇద్దరు యువకిశోరాలు జోరావర్ సింగ్ మరియు ఫతేసింగ్ లిద్దరు అమ్మమ్మ ఒడిలోనే తలదాల్చి గడ్డకట్టేచలిలో అదే శీతల కుహరంలో మరో రెండు రోజులు గడిపారు. మరుసటి రోజు రాజ దర్బార్ కు బయలుదేరే ముందు అమ్మమ్మ మాత గుజారిదేవి ఇద్దరి మనవళ్లను హత్తుకుని గురువులు చెప్పిన పుణ్యమార్గాన్ని అనుసరిస్తూ వారు చూపెట్టిన విలువలను కాపాడాలని దీవించింది. అలాగేనంటూ అమ్మమ్మకు మాట ఇస్తూ సంతోషంగా బయలుదేరిన ఇద్దరు యువకిశోరాలను
నవాబు దర్బార్ కు తీసుకువెళ్లారు. అక్కడికి చేరుకోగానే మూసి వేయబడి ఉన్న ప్రధాన ద్వారాన్ని మరియు అటువైపున ఓ చిన్న తెరిచి ఉన్న చిన్న ద్వారాన్ని చూసి వారు అక్కడ జరగబోయే నాటకాన్ని గ్రహించారు. ఆ వెంటనే ఇరువురు తలవంచకుండా కిటికీ ద్వారా లంఘించి లోనికి చేరుకున్నారు. చేరుకున్న వెంటనే సాంప్రదాయక సిక్కుపద్ధతిలో

వాహ్ గురూజీ కా ఖల్సా (ఖల్సా భగవంతుని సొంతం)

వాహ్ గురూజీ కి ఫతే: (భగవంతునికి జయం కలుగుగాక)

అంటూ సభాసదులందరికీ నమస్కరించారు. వారిద్దరి ధైర్య సాహసాలకు సభాసదులందరూ ఆశ్చర్యపోయారు. తను చెప్పిన విధంగా మతం మారినట్లైతే వారు ఏమికోరినా ఇవ్వడానికి సిద్ధమని ప్రకటించాడు. బదులుగా ఇద్దరు యువకిశోరాలు ఒకే స్వరంతో మాకు భౌతికమైన సంపదలు అక్కర్లేదు, ఎట్టి పరిస్థితుల్లోనూ మేము మా మతాన్ని వదిలిపెట్టము అంటూ నినదించారు. అది విన్న నవాబు తిరిగి వారికి నచ్చ చెబుతూ మీరు ఇంకా చిన్నవారు అమాయకులు. ఈ వయసులో ఆనందంగానూ సంతోషంగానూ జీవించాలి. కావున మా మాట విన్నట్లైతే మనసుకు నచ్చినట్లుగా మీ జీవితాన్ని ఆస్వాదిస్తూ ఆనందించగలరు మరియు స్వర్గానికి చేరుకోగలరు' అని అన్నాడు.



ఆ మాటలు విన్నప్పటికీ ఇద్దరు యువకిశోరాలు ఏమాత్రం చలించకుండా వారి మతవిశ్వాసాన్ని కాపాడుకోవడం కోసం ఎటువంటి బలిదానానికైనా సిద్ధపడ్డారు. అంతలో యువకిశోరం జొరావర్ సింగ్. మేము అణచివేతకు అన్యాయానికి ఎదురొడ్డి పోరాడుతున్నాము. మేము గురు గోవింద్ సింగ్ వీరపుత్రులము మరియు గురు తేజ్ బహదూర్ గారి మనుమలము అంతేకాదు గురు అర్జున్ దేవ్ గారి వారసులం. మేము వారి అడుగుజాడల్లోనే నడుస్తాం మా ధార్మిక విశ్వాసాలను కాపాడుకోవడానికి ఎంతటి త్యాగాలకైనా సంసిద్ధం " అని ధైర్యంగా ప్రకటించాడు. ఇంతలో దివాన్ సుజానంద్ జ్వరావర్ సింగ్ వద్దకు వచ్చి "విడుదల చేస్తే ఎక్కడికి వెళ్తావు" అని అడిగాడు. అందుకు బదిలిస్తూ యువకిశోరం జోరావర్ సింగ్ "విడుదల చేస్తే మేము అడవుల్లోకి వెళతాము మరింత మంది సిక్కు వీరులని జత చేర్చుకుని మంచి అశ్వాలను దొరకబుచ్చుకొని తిరిగి రణరంగంలో మిమ్మల్ని మీ సేనల్ని ఎదుర్కొంటాము" అని ధీటుగా సమాధానం ఇచ్చాడు. అతని జవాబుతో కంగుతిన్న దివాన్ సుజానంద్ "ఈ కుర్రాళ్ళు పెరిగి పెద్దయితే తిరిగి ప్రభుత్వానికి ఎదురు తిరుగుతారు కావున ఎట్టి పరిస్థితుల్లోనూ వీరిని విడుదల చేయడానికి వీలు లేదు" అని నవాబుతో అంటాడు. ఇంత జరుగుతున్నా ఆ ఇద్దరు యువకిశోరాలు దర్బార్లో జరుగుతున్న విషయాలను ఏమాత్రం పట్టించుకోకుండా ధైర్యంగా ఉల్లాసంగా ఒకరితో ఒకరు మాట్లాడుకుంటూ ఉన్నారు. ఇది గమనించిన సభలోని వారందరూ వారిద్దరికీ ఆ విషయం చావు బతుకుల సమస్య అయినప్పటికీ ఇద్దరు కుర్రాళ్ళు ఏ మాత్రం భయపడకుండా ఉండడాన్ని చూసి ఆశ్చర్యపోయారు. అప్పటికీ స్థిరంగా ధైర్యంగా ఉన్న వారిద్దరిని 1705 వ సంవత్సరం డిసెంబర్ 11వ తేదీ నాడు సజీవంగా గోడ కట్టి సమాధి చేయమని నవాబు ఆదేశించాడు.



ఆదేశాన్ని విన్న సభలోని వారందరూ అత్యంత ఆశ్చర్యానికి గురైనప్పటికీ ఆ ఇద్దరు యువకిశోరాలు ఏ మాత్రం భయపడకుండా ధైర్యంగా ఉన్నారు. అదే సభలోనున్న మలర్ కోట్లా అధిపతి మహమ్మద్ ఖాన్ వారిద్దరి చిన్న వయసు చూసి జాలి పడమని వారి తండ్రి చేసిన తప్పుకు వారికి ఎంత క్రూరమైన శిక్ష విధించకూడదు అని విన్నవించినప్పటికీ నవాబ్ వజీర్ ఖాన్ ఆయన విన్నపాన్ని నిర్ద్వంద్వంగా తిరస్కరించాడు. వెంటనే ఇద్దరు యువకులని కోటలోని బందిఖానాకు తరలించారు. వారిద్దరూ దర్బార్లో జరిగిన విషయాలన్నిటిని అమ్మమ్మకు వివరించగా ఆమె వారి భుజాల్ని తడుతూ వారిని హత్తుకుని వారి ధైర్యానికి మెచ్చుకుని"మీరు మీ ఇద్దరూ సరైన విధంగా మీ తాత ముత్తాతల గౌరవాన్ని మీ తండ్రి వీరత్వాన్ని నిలబెట్టారు. భగవంతుడు ఎప్పుడూ మీకు తోడుగా ఉండాలి "అని ఆశీర్వదించింది.

మరుసటి రోజే వారిద్దరిని తిరిగి నవాబు దర్బారుకు తీసుకువెళ్లగా నవాబు వారిద్దరిని ఇస్లాం మతాన్ని స్వీకరించమని అడిగాడు. అప్పుడు ఇద్దరు యువకిశోరాలు "ఎటువంటి పరిణామాలు ఎదురైనప్పటికీ మేము ఎన్నటికీ మా ధార్మిక విశ్వాసాన్ని వదులుకోము. మాకు చావంటే భయం లేదు" అని జవాబు చెప్పారు. ఆ ఇద్దరి స్థిరమైన జవాబు విని నవాబు ఆశ్చర్యపోయాడు.

అలా ఇద్దరు యువకిశోరాలు ఇస్లాం మతంలోకి మారడానికి ఒప్పుకోకపోవడంతో ఆ ఇద్దరినీ గోడ కడుతున్న ప్రాంతానికి తీసుకువెళ్లి పక్కనే నిలబెట్టారు. చివరగా అక్కడే ఉన్న ఖాజీ మరొక్క మారు వారిద్దరికీ వారిస్తూ జీవితాన్ని పోగొట్టుకోకుండా ఇస్లాం మతాన్ని స్వీకరించాలని చెప్పాడు. ఆఖరికి శిక్ష అమలు చేసే సైనికులు కూడా వారికి నచ్చి చెప్పినప్పటికీ వారి ఇరువురి పట్టుదలను ఏమాత్రం మార్చలేకపోయారు. వారిద్దరూ జవాబు చెబుతూ "ఎట్టి పరిస్థితుల్లోనూ మా మతాన్ని వదులుకోము చావు మమ్మల్ని భయపెట్టలేదు" అని గట్టిగా అన్నారు.

ఆ తరువాత వారి చుట్టూ ఒక్కో ఇటుక పేరుస్తూ గోడ కట్టే కొద్ది ఇద్దరు యువకిశోరాలు గురువాణి పలుకడం ఆరంభించారు. అంతలో కడుతున్న గోడ వారి గుండెవరకు చేరుకోగానే కూలిపోయింది. అలా హఠాత్తుగా కడుతున్న గోడ కూలిపోవడంతో ఇద్దరు యువకిశోరాలు క్రింద పడిపోయి స్పృహ తప్పిపోయారు. ఆ తర్వాత కూడా స్పృహలోకి రావడంతోనే ఇస్లాం మతాన్ని స్వీకరించాలని వారిని బలవంత పెట్టగా వారు తిరస్కరించడంతో ఆ ఇద్దరిని ఉరి తీశారు.

తన మనవళ్లిద్దరి మరణ వార్త చెవిన పడగానే శీతల కుహరంలో ఉంచబడిన వృద్ధురాలైన మాతా గుజారి దేవి తన చివరి శ్వాస వదిలి పెట్టింది. తన మనవళ్ళిద్దరితో కలిసి ఆమె కూడా ముక్తిని పొందింది. ఈ వార్త తెలిసిన వెంటనే సిర్హింద్ పట్టణంలో తీవ్రమైన అలజడి చెలరేగింది. పట్టణంలోని ప్రతి ఒక్కరూ ఈ హీనమైన చర్యతో కోపోద్రిక్తులైనారు. అదే సందర్భంలో గురు గోవింద్ సింగ్ వీరపుత్రులు ఇద్దరు యువకిశోరాల ధైర్యానికి పట్టుదలకు అబ్బురపడ్డారు.

ఆ మరుసటి రోజు నగరానికి చెందిన ఓ ధనిక వ్యాపారి సేట్ తోడర్మల్ వారి ముగ్గురికి

శాస్త్రోక్తంగా అంత్యక్రియలు నిర్వహించాడు. ఆ ముగ్గురి అంత్యక్రియలు జరిపే స్థలంలో పట్టే అన్ని బంగారు నాణేలు కపంగా కట్టడానికి ఒప్పుకున్న తర్వాతనే నవాబు సేట్ తోడర్మల్ ఆ ముగ్గురి అంత్యక్రియలు నిర్వహించడానికి అనుమతినిచ్చాడు. అప్పుడు ఆ వ్యాపారి మొత్తం స్థలాన్ని గిరి గీసుకొని నాణాలు పరిచిన తర్వాతనే వారికి అంత్యక్రియలు నిర్వహించాడు.

అలా అమ్మమ్మ గుజారి దేవితో సహా వీర మరణం పొందిన గురు గోవింద్ సింగ్ ఇద్దరు కుమారులకు పూర్తి సంప్రదాయబద్ధంగా శాస్త్రోక్తంగా అంత్యక్రియలు నిర్వహించారు.

మానవాళి చరిత్రలో ఇంతకు మించిన చిన్న కుర్రాళ్ళ బలిదానం ఎక్కడా కానరాదు. అప్పుడు యువకిశోరం జోరావర్ సింగ్ కేవలం 8 ఏళ్ల బాలుడు కాగా మరో యువకిశోరం ఫతేసింగ్ కేవలం ఆరేళ్ల కన్నా చిన్నవాడు. ఇద్దరి చుట్టూ బలవంతంగా గోడకట్టుతో వారిని సజీవ సమాధి చేయడానికి ప్రయత్నించినప్పటికీ నవాబు ప్రభుత్వ యొక్క దాస్టీకానికి ఎదురు నిలిచి ధైర్యంగా ఎదుర్కొన్నారు. వారు స్థిర చిత్తంతో తమ మత విశ్వాసం పట్ల దృఢంగా నిలబడ్డారు. వారిద్దరికీ ఆశలు చూపెడుతూ ప్రలోభాలకు గురి చేసినా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని భయపెట్టిన కూడా ధైర్యంగా"జీవితంలో ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా కూడా మా ధార్మిక విశ్వాసాలని ఎట్టి పరిస్థితుల్లోనూ నిలబెట్టడం ద్వారా మా గొప్ప సంప్రదాయాన్ని కాపాడుకుంటాం అని అత్యంత సాహసంతో జవాబు ఇచ్చారు.



ఈ దాష్టీకం జరిగిన ప్రదేశం పాత సిర్హింద్ పట్టడానికి దగ్గర్లో ఫతేగర్ సాహెబ్ వద్ద 4 సిక్కు ప్రార్ధన స్థలాలు ఉన్నాయి. అక్కడే ప్రతి సంవత్సరం డిసెంబర్ 25 నుండి 28 వరకు వీరులైన వారి త్యాగానికి బలిదానానికి గుర్తుగా ధార్మిక ఉత్సవం జరుగుతుంది. యువకిశోరాల బలిదానం గూర్చి నూరా మహి
ద్వారా రాయ్ కోట్ వద్దనున్నగోవింద్ సింగ్ కు సమాచారం తెలుస్తుంది.

విషయం తెలుసుకున్న గురు గోవింద్ సింగ్ తన వద్దనున్న బాణంతో ఒక మొక్కను పెకిలిస్తూ "ఇదే భారత దేశంలో మొగల్ సామ్రాజ్య పతనానికి నాంది" అంటూ జోస్యం చెప్పాడు. అలాగే మొగల్ చక్రవర్తి ఔరంగజేబుకు "ఓ గుంట నక్క మోసంతో కపటంతో ఇద్దరూ సింహపుత్రులను చంపడం పెద్ద విషయం కాదు కానీ ఆ సింహమే దుశ్చర్యకు తగిన దండన విధించేందుకు బతికే ఉంది" అంటూ లేఖ రాసాడు.

దేశమంతా ఆ నలుగురు యువకిశోరాల బలిదానాల సమాచారం తో తీవ్రశోకంలో మునిగిపోయింది. అలా నవాబుజీర్ ఖాన్ ఆదేశాలతో అత్యంత క్రూరంగా ఇద్దరు యువకిశోరాలను చంపిన సిర్హింద్ ప్రదేశం సిక్కుల దృష్టిలో అత్యంత విద్వేష పూర్ణ నగరంగా భావింప బడింది. 1670-1716 మధ్య సమయంలో గురు గోవింద్ సింగ్ మరణం తర్వాత 1708 నవంబర్ లో బాబా బందా సింగ్ బహదూర్ నాయకత్వంలో 1710 మే 12 వతేదీన చప్పార్ చిరీ యుద్ధంలో సిక్కులు సిర్హింద్ పై భీకర దాడి చేసి మొత్తం మొగల్ సైన్యాన్ని నాశనం చేసి నవాబు వజీర్ ఖాన్ ను అంతమొందించారు. 14 మే 1710 న సిర్హింద్ సిక్కుల వశమైంది.

తన నలుగురు వీర పుత్రుల బలిదానం గూర్చి గురు గోవింద్ సింగ్ సిక్కులతో ." ఇప్పటికీ స్వేచ్ఛగా బతికి ఉన్న వేలాదిమంది పుత్రుల కోసం నా నలుగురు పుత్రులని త్యాగం చేశాను" అని గర్వంగా అన్నాడు.

సమాప్తం

